Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

శుక్రవారం, 07 జూన్ 2024 , పేజీలు : 03

## మండలంలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే కె.వి.ఆర్

**బిక్కనూర్, జూన్ 06, సూర్య మేజర్ న్యూస్:**

పార్లమెంటు ఎన్నికల్లో కోడ్ ముగియడంతో మండలంలో గురువారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా రైతుల కల్లాల విషయంలో రైతులతో చర్చించేందుకు మండలంలోని పెద్ద మల్లారెడ్డి, కంచర్ల, బాగిర్తీపల్లి, ఇసన్నపల్లి, మల్లు పల్లి, బస్వాపూర్, సిద్ధిరామేశ్వర్ నగర్, అంతంపల్లి, జంగంపల్లి బిక్కనూర్ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో రైతులతో మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు కల్లాలను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అన్ని గ్రామాలలో రైతులు కల్లాలను నిర్మించుకోవాలని, కల్లాల నిర్మాణానికి తన పూర్తి సహకారం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బడి బస్సు భద్రమేనా......?

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 06, సూర్య మేజర్ న్యూస్**

పిల్లలను పాఠశాలలో చేర్చేటప్పుడు తల్లిదండ్రులు గమనించాల్సిన ముఖ్యమైన అంశం స్కూల్ బస్సు. నిబంధనల ప్రకారం స్కూల్ బస్సు ఉందో లేదో చూసుకోవాల్సిన అవసరం చాలా ఉంది. బస్సులకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నారా, జాగ్రత్తలు, తీసుకుంటున్నారా, అనే విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలి. పాఠశాలలు పునం ప్రారంభమైన తర్వాత రవాణాశాఖ అధికారులు స్కూల్ బస్సుల ఫిట్నెస్ పై దృష్టి పెట్టార..లేదా..! అధికారులు తనిఖీలు చేస్తున్నార? ఫిట్నెస్ లేకుండా బస్సులు నడుపుతున్న జిల్లాలోని స్కూల్ లపై కేసులు నమోదు చేయాలి అని పిల్లల తల్లిదండ్రులు అంటున్నారు. లేని పక్షంలో ప్రమాదాలు జరుగుతాయని, ప్రమాదాలు జరగకుండా ముందుగానే పిల్లల తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకొని అధికారులను కోరుతున్నారు. అధికారులతో పాటు పిల్లల తల్లిదండ్రులు స్కూల్ బస్సులపై ఒక కన్నేసి ఉంచాలి. బస్సు కండిషన్ ఇలా ఉండాలి, బస్సు ఎప్పటికప్పుడు పూర్తి కండిషన్లో ఉండాలి. బస్సులకు పసుపు రంగు వేయాలి. ముందు, వెనక విద్యాసంస్థల ఫోన్ నెంబర్లు రాయడం తప్పనిసరి. అత్యవసర ద్వారం ఉండాలి, బస్సు డ్రైవర్ కు 60 ఏళ్ల లోపు వయసు డ్రైవింగ్ లైసెన్స్, హెల్త్ కార్డు ఉండాలి. పేరెంట్స్ కమిటీ ఆమోదంతో డ్రైవర్ నియామకం జరగాలి. బస్సు కండిషన్ పై ప్రతినెల పేరెంట్స్ కమిటీ తో ప్రిన్సిపాల్ తనిఖీలు నిర్వహించాలి. బస్సులో అత్యవసర ద్వారం ఏర్పాటు చేసి ఆ ద్వారం




కనిపించేలాగా బోర్డు రాయాలి ,బస్సు లోపల భాగం కనిపించేలా బస్సు ప్రవేశ ద్వారం కనిపించేలా డ్రైవర్ వద్ద ఏర్పాటు చేయాలి. 15 ఏళ్ల లోపు సర్వీస్ బస్సుని ఉపయోగించాలి. బస్సు వెనుక అమ్మాయి అబ్బాయి బొమ్మలు ఉండాలి. మొదటి మెట్టు నేల నుంచి 325 ఎంఎం ఎత్తులు ఉండాలి. విద్యార్థులను ఎక్కించి దించేందుకు అటెండర్ తప్పనిసరి. పిల్లల బ్యాగులు సీట్ల కింద పెట్టుకునే విధంగా రాక్స్ ఏర్పాటు చేయాలి. బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు విద్యార్థుల కు సులువుగా ఉండేలా హ్యాండిల్ ర్యాక్ ఉండాలి. బస్సు డోర్ వద్ద సేఫ్ లాకింగ్ సిస్టం ఉండాలి. డోర్స్ పైకి లాగితే వెళ్లే విధంగా సిస్టం ఉండాలి. బస్సు ఫ్లోరింగ్ అద్దాలు ఎప్పటికప్పుడు కండిషన్లో ఉండాలి. విద్యాసంస్థల వద్ద బస్సు నిలిపేందుకు పార్కింగ్ ప్రదేశం ఉండాలి. పాఠశాలలో పిల్లల్ని అడ్మిట్ చేయాలి అని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మంత్రాలు చేస్తున్నాడని వ్యక్తిపై దాడి...

**- కేసు నమోదు చేసిన పోలీసులు.**

**ఎల్లారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 06:**

ఎల్లారెడ్డి మండలంలోని రుద్రారం లో మంత్రాలు చేస్తున్నాడని నేపంతో ఒక వ్యక్తిపై దాడి చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఎస్సై బొజ్జ మహేష్ కథనం ప్రకారం, రుద్రారం గ్రామానికి చెందిన మన్నే కిష్టయ్య ఇంటి పక్కన ఉండే పేరు సాయిలు యొక్క కోడలు పేరు విజయ కొన్ని రోజుల క్రితంనుండి అనారోగ్యం పాలవటంతో ఇట్టి అనారోగ్యానికి కారణం కిష్టయ్య మంత్రాలు చేయడమే కారణమని పేరు సాయిలు, అతని కొడుకులైనా పేరు ప్రశాంత్, పేరు ప్రవీణ్ కుమార్ తన భార్య అయిన సాయవ్వ, భాస్కర్, మరదలు రుక్మిణి, కోడలు విజయ ఏడుగురు కలిసి మన్నే కిష్టయ్య ఇంటి వద్దకు వెళ్లి కిష్టయ్య మరియు అతని కొడుకు కూతురుపై దాడి చేసినారు ఈ దాడిలో కిష్టయ్య గాయపడ్డాడు. గాయపడిన మన్నె కిష్టయ్య కుటుంబ సభ్యులతో కలిసి ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా దాంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## విద్యుత్ స్తంభం పైనుంచి పడి జూనియర్ లైన్మెన్ మృతి

**నిజాంసాగర్, సూర్య మేజర్ న్యూస్ జూన్ 6:**

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామ జూనియర్ లైన్మెన్ గా పనిచేస్తున్న పాత సంతోష్ (35) విద్యుత్ స్తంభం పైకి ఎక్కి మరమ్మతులు చేపడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం పైనుంచి జారిపడి మృతి చెందినట్లు ఏఈ లక్ష్మణ్ తెలిపారు. కామారెడ్డి జిల్లా బిక్కునూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన పాత సంతోష్ గత ఆరు సంవత్సరాలుగా నిజాంసాగర్ మండలంలో జూనియర్ లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అచ్చంపేట గ్రామానికి విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడడంతో నిజాంసాగర్ నుంచి అచ్చంపేట గ్రామానికి వెళ్లి లైన్లో నవోదయ పాఠశాల ప్రాంగణంలో గల విద్యుత్ స్తంభం పైకి ఎక్కి మరమ్మత్తులు చేసేందుకు గురువారం ఉదయం విద్యుత్ స్తంభం పైకి ఎక్కి మరమ్మతులు చేపడుతుండగా అదుపుతప్పి ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. దీంతో పాత సంతోష్ తలకు, ముక్కు ప్రాంతంలో తీవ్ర గాయాలు కావడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు ఏఈ తెలిపారు. మృతునికి భార్య సావిత్రి పిల్లలు అభిరామ్, ఓంకార్ ఉన్నారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ స్థానికంగా ఉంటూ ఏ చిన్న విద్యుత్ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు చొరవ తీ సుకొని పని చేస్తాడని, ఓ మంచి ఉద్యోగిని, ఓ మంచి వ్యక్తిని కోల్పోయామంటూ ఇటు ట్రాన్స్కో సిబ్బంది, అటు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజాంసాగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతుని భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుని స్వగ్రామమైన భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామానికి మృతదేహాన్ని తరలించి అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిపారు.



# ధాన్యం కొనుగోలు పూర్తి. రైతుల ఖాతాలలో డబ్బులు జమ

## జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 6:** కామారెడ్డి జిల్లాలో యాసంగి సీజన్ కు సంబంధించి 3,17,181 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేపట్టినట్లు జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్ గురువారం తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు చెప్పారు. గత మార్చి 26న ఫాక్స్, ఐకెపి ఆధ్వర్యంలో 360 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, 55, 222 మంది రైతుల నుంచి 098 కోట్ల 75 లక్షల ధాన్యం కొనుగోలు చేపట్టినట్లు తెలిపారు. ఆకాల వర్షాల వల్ల కొనుగోళ్లలో కాస్త ఇబ్బందులు పడ్డ మిల్లర్లు, ట్రాన్స్పోర్డ్ కాంట్రాక్టలతో నిత్యం పరిస్థితిని సమీక్షిస్తూ, కేంద్రాల నిర్వాహకులను మానిటరింగ్ చేసుకుంటూ. తహశీల్దార్, సహకార శాఖ, ఐకెపి, పౌరసరఫరాల సిబ్బంధి, ఇతర అధికారుల సహకారంతో, రైతుల సహకారంతో విజయవంతంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పూర్తిచేశామని తెలిపారు. రైతులు కూడా సంయమనం పాటించి, జిల్లా



యంత్రాంగానికి ఎంతో సహకరించరని తెలిపారు. 100 శాతం ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తి అయిందని, మిగతా రైతులకు రెండు రోజుల్లో వారి ఖాతాల్లో డబ్బులను జమ చేస్తామని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో రూ. 674 కోట్లు జమ చేసినట్టు తెలిపారు.

## బోరు గుంతలో పడిన ఆవును రక్షించిన రైతులు

**లింగంపేట, సూర్య మేజర్ న్యూస్ జూన్ 6 :** లింగంపేట మండలం పోతాయిపల్లి గ్రామంలో రైతు, బోరు బావి తవ్వి నీళ్లు పడకపోవడంతో బోరు గుంతను అలాగే వదిలేశాడు. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి బోరు గుంతలో నీళ్లు నిండాయి. గురువారం మేతకు వెళ్లిన ఆవు బోరు గుంతలో పడి ఇరుక్కుపోయి ఆర్తనాదాలు పెట్టింది. అది గమనించిన చుట్టుపక్కల రైతులు చిక్కుకున్న ఆవును అందరు కలిసి బయటకు తీసి రక్షించారు. అదే గుంతలో మనుషులు పడి ఉంటే ప్రాణాలు కోల్పోయేవారని రైతులు తెలిపారు. గోమాతను రక్షించిన రైతులు, ప్రాణాలతో ఆవు బయటకు పడడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే వెంటనే బోరు గుంతలను పూడ్చి వేయాలని రైతులు కోరారు.



## పదవి విరమణ పొందిన వారు తమ శేష జీవితాన్ని హాయిగా గడపాలి

### జిల్లా పోస్టల్ ఇన్స్పెక్టర్ సుజిత్ కుమార్

**ఎల్లారెడ్డి, 06 జూన్, సూర్య మేజర్ న్యూస్ :** ఎల్లారెడ్డి మండలం లోని లింగారెడ్డి పెట్ గ్రామానికి చెందిన పర్ష పరంధాములు తపాలా శాఖ లో పోస్ట్ మాస్టర్ గా పని చేస్తూ బుధవారం పదవి విరమణ పొందారు. ఈ పదవి విరమణ కార్యక్రమాన్ని స్థానిక బాల గౌడ్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు ఈ కార్య క్రమానికి జిల్లా పోస్టల్ డిపట్మెంట్ నుండి ముఖ్యఅతిథిగా తపాల శాఖ ఇనస్పెక్టర్ సుజీత్ కుమార్ పదవి విరమణకు హాజరయ్యారు. పోస్టుమాస్టర్ గా పనిచేస్తూ పదవి విరమణ పొందిన పర్ష పరంధాముల దంపతులకు శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఎప్పుడో ఒకప్పుడు పదవి విరమణ పొందవలసిందే అని అన్నారు. పదవీ విరమణ పొందిన తరువాత పర్ష పరంధాములు దంపతులు తమ శేష జీవితాన్ని హాయిగా మనమలతో మనమరాళ్లతో కుటుంబంతో కలిసి సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పోస్ట్ మాస్టర్ ప్రవీణ్ కుమార్, మెయిల్ ఓవర్సీస్, మహబూబ్ రెడ్డీ, వెంకట్రామిరెడ్డి, కాశీరం, బన్సీ లాల్ నాయక్తో పాటు తపాలా సిబ్బంది పాల్గొన్నారు.



## నిజామాబాద్ పట్టణం లో ఉచిత ఇంజనీరింగ్ మరియు మెడికల్ కౌన్సిలింగ్ గైడెన్స్

**రుద్రూర్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 6 :** వేద ఎడ్యుకేషన్స్ హైదరాబాద్ వారి ఆద్వర్యం లో నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంటర్ విద్యార్థిని మరియు విద్యార్థుల కోసం ఇంజనీరింగ్, మెడికల్, ఫార్మసీ, నర్సింగ్ , అగ్రికల్చర్ , హెూటల్ మేనేజ్మెంట్ లాంటి కోర్సెస్ లలో సరైన అడ్మిషన్ గైడెన్స్ తో పాటు అబ్రాడ్ ఎంబిబిఎస్ మరియు విదేశాలలో మాస్టర్స్ అడ్మిషన్ కై ఈ శనివారం నిజామాబాద్ పట్టణంలో కపిల హెూటల్ లో ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం ఆరు గంటలవరకు అడ్మిషన్లు ఉంటాయాని వేద ఏడ్యూకేషన్ చైర్మెన్ విజేయ్ కుమార్ గురువారం రుద్రూర్ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశం లో తెలిపారు. విద్యార్థులు చేసే కోర్సెస్ కి బ్యాంక్ లోన్ ఫెసిలిటీ, జాబ్ ప్లేస్మెంట్స్ అలాగే కామర్స్, హార్ట్స్, సైన్స్ విద్యార్థులు ఇంజనీరింగ్ లో చేరాలనుకునే వాళ్ళు తన సంస్థ ప్రతి నిధులతో సంప్రదించి మరిన్ని వివరాలకై ఈ క్రింది నెంబర్ ను 733723224 సంప్రదించగలరని కోరారు.




## కుటుంబా నియంత్రణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

**బిక్కనూర్, జూన్ 06, సూర్య మేజర్ న్యూస్:** కుటుంబ నియంత్రణ పట్ల ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు సంయుక్తంగా ప్రజలకు అవగాహన కల్పించాలని మండల వైద్యాధికారి యెమీమా చెప్పారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆశా డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమవుతున్నందున నీటి నిలువ లేకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ లాంటి ప్రమాదకరమైన వ్యాధుల గురించి వివరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే 100% ప్రసవాలు అయ్యే విధంగా కృషి చేయాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఆదర్శ్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 6 :** రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు కామారెడ్డి రైల్వే ఎస్సై తావునాయక్ తెలిపారు. గురువారం రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని మాసాయిపేట్ వడియారం రైల్వే స్టేషన్ సమీపంలో కేఎంఆర్ నెంబర్ 562 పబ్లిక్ 6-10 రైల్వే హద్దు సమీపంలో రైలు కిందపడి గుర్తులేని వ్యక్తి మృతి చెందాడు. మృతిని వయసు సుమారు 35 నుంచి 40 సంవత్సరాలు మధ్య వయస్సు ఉంటుందని రైల్వే ఎస్సై తెలిపారు. మృతునికి సంబంధించిన ఆధారాలు లభించలేదని పేర్కొన్నారు. సంబంధిత వ్యక్తులు ఎవరైనా ఉంటే స్థానిక రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు. గుర్తిల్లిని రైలు బండి నుంచి పడి మృతి చెందాడ లేక ఆత్మహత్య చేసుకున్నాడా అనే కోణంలో విచారణ చేపట్టినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ఉదయం 9:50 నిమిషాలకు ఈ సంఘటన జరగగా 10 30 నిమిషాలకు ప్రాంతంలో తమకు సమాచారం వచ్చినట్లు తెలిపారు. 11:30 గంటలకు వెళ్లి సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించినట్లు తెలిపారు. మృతునికి సంబంధించిన ఏ ఆధారాలు లభించలేదని కామారెడ్డి రైల్వే ఎస్ఐ తావునాయక్ తెలిపారు.



## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నీటి ఎద్దడి

**కామారెడ్డి అర్బన్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 6:** కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం నీటి ఎద్దడి నెలకొంది. పలు విభాగాల్లోకి నీళ్లు రాక రోగులు, వారి కుటుంబీకులు ఇబ్బందులు పడ్డారు. ట్యాంకర్ తెప్పిస్తామని చెప్పిన సాయంత్రం వరకు స్పందన కరువైందని రోగులు వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రిలో నీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.




## మతిస్థిమితం లేని యువకుడు అదృశ్యం

**రుద్రూర్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 06 :** మతిస్థిమితం లేని యువకుడు అదృశ్యమైన సంఘటన గురువారం రుద్రూర్ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు జిల్లా పల్లిపాలెం గ్రామానికి చెందిన ఐల శివకుమార్ (34) అనారోగ్యం కారణంగా రుద్రూర్ మండలం అక్బర్ నగర్ గ్రామంలోని ప్రకృతి చికిత్సలయంలో 25.05. 2024 రోజున అడ్మిట్ అయ్యాడు. వైద్యం చేయించు కున్నాడు. 30.05.2024 రోజున మతిస్థిమితం సరిగా లేక ఉదయం ఆశ్రమంలో ఎవరికి చెప్పకుండా తన యాక్టివా బండి పై వెళ్లిపోయినట్టు, అతని కోసం కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులు ఇతర ప్రాంతాలలో గాలించినప్పటికి ఆచూకీ తెలియకపోవడంతో అతని మామ సుబ్రహ్మణ్యం రుద్రూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి, కేసు దర్యాప్తు చేస్తున్నట్టు, ఎవరికైనా యువకుని అచూకీ తెలిస్తే రుద్రూర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారమివ్వాలని ( 8712659876 ) ఎస్సై అప్పారావు తెలిపారు.



## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**కామారెడ్డి రూరల్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 6:** బడిబాట కార్యక్రమంలో బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కామారెడ్డిలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగ కిషన్ ఉపాధ్యాయులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి ఉపాధ్యాయుడు ఇంటింటికి తిరిగి విద్యార్థులను గుర్తించి పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీశైలం, సహెందర్, సాయిలు, కరుణ, సుష్మ, భవాని, సంజీవ్ పాల్గొన్నారు



## ఈనెల 10న కామారెడ్డిలో నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు

### ఉపాధి కల్పనాధికారి మధుసూదన్

**కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, జూన్ 6 :** ప్రైవేటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈనెల 10న స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉపాధి కార్యాలయంలో నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి మధుసూదన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి జిల్లాలోని వరుణ్ మోటార్స్ కంపెనీలో పలు పోస్టులకు గాను ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోస్టులకు 25 నుంచి 35 సంవత్సరాల లోపు వయసు కలిగిన ఇంటర్ మెకానికల్ ట్రేడ్ డిప్లమో ఏదైనా డిగ్రీ బి.టెక్ అర్హత కలిగి ఉండాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూపాయలు 14,000 నుండి 25 వేల రూపాయల వరకు వేతనం ఉంటుందని ఆయన తెలిపారు. ఆసక్తి గల జిల్లాకు చెందిన నిరుద్యోగ యువత ఈ నెల 10న ఉదయం పదిన్నర గంటలకు నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కలెక్టర్ లోని మొదటి అంతస్తులో ఒక వంద ఇరవై ఒకటి నంబర్ గల గదిలో ఉపాధి కల్పన కార్యాలయం నుండి విద్యార్హత ధ్రువపత్రాలు ఆధార్ కార్డులు ఫోటోలతో హాజరుకావాలని ఆయన సూచించారు .మరిన్ని వివరాలకు సెల్ నెంబర్లు 9848237987 767197409 ను సంప్రదించాలని ఆయన కోరారు.




## రోడ్డు ప్రమాదాలు సంభవించిన ప్రదేశాలను పరిశీలించిన

### సిఐ రవీందర్ నాయక్, ఆర్ అండ్ బి. డి ఈ నారాయణ .

**ఎల్లారెడ్డి, 6 జూన్, సూర్య మేజర్ న్యూస్ :** ఎల్లారెడ్డి మండలంలోని ప్రధాన రహదారుల వద్ద జరిగిన ప్రమాదాల బారిన పడి మరణించిన ప్రదేశాలను ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, రోడ్డు భవనాల శాఖ అధికారి నారాయణ, సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్ ప్రమాదాలు జరిగి స్థలాలను పరిశీలించారు. ప్రమాదాలు జరగకుండా సిగ్నల్స్ బోర్డ్స్ పెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకునేందుకు స్థలాలను పరిశీలించామని తెలిపారు. వారి తో ప్రజాప్రతినిధులు జెడ్పిటిసి ఉషా గౌడ్ ఎంపీపీ మాధవి బాలరాజ్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ లు, గ్రామ సర్పంచ్ లు ఎంపీటీసీలు, రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించి రోడ్డు ప్రమాదం కు గల కారణాలను విశ్లేషించి అక్కడ ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలకు పలు సూచనలను రిపోర్టుగా తయారు చేసి అధికారులకు అందజేశారు.



## ఎమ్మెల్యే రమణారెడ్డిని సన్మానించిన సొసైటీ చైర్మన్

**బిక్కనూర్, జూన్ 06, సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని లక్ష్మీదేవిని పల్లి గ్రామంలో రైతుల కల్లాల ఏర్పాటు విషయం మాట్లాడడానికి గురువారం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని అంతంపల్లి సింగిల్ విండో సొసైటీ చైర్మన్ వలకొండ వెంకట్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. తాను ఇచ్చిన హామీలను ఖచ్చితంగా నెరవేరుస్తానని, హామీల హామాలలో వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని, ఎన్నికల కోడ్ ఉన్నందున అభివృద్ధి పనులు జరగలేదని, ఇకనుండి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సొసైటీ వైస్ చైర్మన్ బంగ్లా రాజిరెడ్డి, సొసైటీ సీఈఓ శ్రీనివాస్, గ్రామ రైతులతోపాటు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఎంపీని సన్మానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు

**కామారెడ్డి రూరల్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 6:** జహీరాబాద్ ఎంపీగా ఎన్నికైన సురేశ్ షెట్కార్ ను, అయన కుతూరు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ మీడియా ఇన్చార్జ్ గిరిజ షెట్కార్ ను గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన్ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తన విజయానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

